# సీసీ కెమెరాలతో నిఘా

గజ్వేల్, మార్చి 10: సీసీ కెమెరాలు పని చేయడంతో గ్రామాల్లో నిరంతరం అనుమా నితులపై నిఘా ఉంటుందని సీఐ సైదా తెలి పారు. ఆదివారం మండల పరిధిలోని రిమ్మ నగూడలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా గ్రామస్తులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. గ్రామానికి అన్ని వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అపరిచిత వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశించిన ప్పుడు త్వరగా గుర్తించేందుకు వీలుంటుంద న్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన గ్రామ స్తులను అభినందించారు.

# మర్మాముల గౌడ సంఘం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం సభ్యులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి10: మ ద్దూరు మండలంలోని మర్మాములలో ఆది వారం గౌడ సంఘం ఎన్నికలు నిర్వహిం చారు. అధ్యక్షుడిగా ఉత్కం ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షుడిగా సుందరగిరి బాలకిషన్ గౌడ్, డైరెక్టర్లుగా సుందరగిరి సిద్ధిరాజయ్య గౌడ్, ఉట్కూరు వెంకట్‌గౌడ్, బత్తిని కనక య్యగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులందరికీ ఎన్నికైన స భ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సత్యనారా యణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లరిగేలా తిరిగినా కనికరించడం లేదు

**భూమి సర్వే కోసం మహిళా రైతు రెండేండ్లుగా నిరీక్షణ**

మహిళా రైతు సరోజన

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 10: భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని తహసీల్ చుట్టూ మహిళా రైతు రెండేండ్లుగా కాళ్లరి గేలా తిరిగినా అధికారులు కనిక రించడం లేదు. వివరాలిలా ఉన్నా యి మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన గాజుల సరోజన అనే మహిళా రైతు భూమికి సమీపంలో ఉన్న ఓ రైతు వద్ద ఎకరం కొనుగోలు చేసింది. మోఖా మీద 10 గుంటల భూమి తక్కువ వస్తుండ డంతో పక్క రైతులతో గొడవలు జరుగుతు న్నాయి. దీంతో రెండేండ్ల కింద సదరు భూమిని సర్వే చేయించేందుకు మీ సేవలో దరఖాస్తు చేసుకుంది. సర్వే చేసుకున్న ఏడాది తర్వాత అప్పటి సర్వేయర్ నామమాత్రంగా సర్వే చేసి ఎలాంటి హద్దులు చూపలేదు. దీంతో తన భూమికి హద్దు లు చూపాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరి గితే అప్పటి అధికారుల సూచన మేరకు తిరిగి సర్వే కోసం మీ సేవలో దర ఖాస్తు చేసుకుంది. అయిన ప్పటికీ భూమి సర్వే చేసేం దుకు సర్వేయర్లు ఎవరూ రాకపోవడంతో సరోజన ఇటీవల తహసీల్ కార్యాలయం వద్దకు వచ్చి తహసీల్దార్ అనంతరెడ్డికి తన గోడును వెళ్ల బోసుకుంది. సమస్యను పరిష్కరిస్తానని తహసీల్దార్ చెప్పినప్పటికీ 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందంగా మారింది. వెంటనే తన భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని సరోజన అధికారులను వేడు కుంటుంది.

# ఉపాధిహామీని సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీటీసీ కనకమ్మ

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి10: మహా త్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మ ద్దూరు ఎంపీటీసీ బొప్పె కనకమ్మానాగయ్య కోరారు. ఆదివారం మద్దూరు గ్రామ పంచా యతీ ఆవరణలో ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామీ ణ కూలీలకు ఉపాధి కల్పించి, పేదలను ఆదు కోవాలనే ఉద్దేశంతో కేంద్రం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, టెక్ని కల్ అసిస్టెంట్ మాధవి, మాజీ సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

# అ'పూర్వ' సమ్మేళనం

మద్దూరు(ధూళిమిట్ట): సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి10: ధూళి మిట్ట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. 25 ఏండ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులంతా చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్నప్పుడు చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉపాధ్యాయులు తిగుళ్ల సుధాకర్ శర్మ, రామలింగం, దుబ్బుడు పాపిరెడ్డి, గూడ మల్లారెడ్డి, జి. రాములు పాల్గొన్నారు.

**నంగునూరులో..**

నంగునూరు, మార్చి 10 : మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88లో టెన్త్ పూర్తిచేసిన పూర్వ విద్యా ర్థులు ఆదివారం సమావేశమయ్యారు. చదు వు చెప్పిన గురువుల సమక్షంలో ఆత్మీ యంగా ఒకరినొకరు పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో నాటి ఉపాధ్యాయులు నరసింహస్వా మి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, ము కుందం, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

నంగునూరు జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

# నేటి నుంచి కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు

సిద్దిపేట, మార్చి 10 : జిల్లా వ్యాప్తంగా రెండో విడత ఈనెల 11 నుంచి 24 తేదీ వరకు కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు పక్షోత్స వాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 834 బృందాలు ఏర్పాటు చేసి, 200 మంది సూపర్‌వైజర్ల పర్యవేక్ష ణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ బృందాలు గ్రామాల్లో 10 నుంచి 20 ఆవాసాలు, పట్టణంలో అయితే 20 నుంచి 25 గృహాల్లో ఇంటింటి సర్వే నిర్వహి స్తాయన్నారు. గత ఆగస్టులో నిర్వహించిన మొదటి విడతలో 16 మందిని అనుమానిత కేసులుగా నిర్ధారించి చికిత్స అందించామ న్నారు. గుర్తింపు ప్రక్రియలో పాల్గొనే బృందా లకు రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ గణేశ్వర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

# సైక్లింగ్ చేసిన వారిని అభినందనల వెల్లువ

సిద్దిపేట అర్బన్, మార్చి 10 : హైదరా బాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ ఆధ్వర్యంలో 200 కిలోమీటర్ల సైక్లింగ్‌లో భాగంగా సికింద్రా బాద్ జేబీఎస్ నుంచి సిద్దిపేటకు వచ్చిన జ్ఞానే శ్వర్‌రావు, తిరుపతిరెడ్డిలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ స్వాగతం పలికి వారిని అభినం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. రోజూ వాకింగ్, రన్నింగ్, యోగా, సైక్లింగ్, స్విమ్మింగ్ ఏదో ఒకటి చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదై నా సాధించవచ్చన్నారు.

# పెద్దమాసాన్‌పల్లిలో కలకలం

**హెటిరో డ్రగ్స్ కంపెనీకి వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు, వాల్ రైటింగ్స్**


పెద్దమాసాన్‌పల్లిలో మావోయిస్టుల పేరు మీద వెలిసిన వాల్ రైటింగ్స్

తొగుట, మార్చి 10: మండలంలోని పెద్ద మాసాన్‌పల్లిలోని హెటిరో డ్రగ్స్ కంపెనీకి చెందిన భూముల్లో మావోయిస్టు పార్టీ పేరు మీద వెలిసిన వాల్ రైటింగ్స్, బ్యానర్ కల కలం రేపింది. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం 2007 నుంచి పెద్దమాసాన్ పల్లి, కొండపాక మండలం సిర్సినగండ్ల గ్రా మాల పరిధిలో 360 ఎకరాల భూమిని సేక రించారు. 2015లో ప్రజాభిప్రాయ సేకరణ చేయగా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. రసాయన కంపెనీ ఏర్పాటు చేయడం వల్ల ఈప్రాంతం విషతుల్యం అవుతుందని గ్రామ స్తులు ఆందోళన నిర్వహించి సభను అడ్డుకు న్నారు. అప్పట్లో 22 మందిపై కేసులు నమో దయ్యాయి. ఈక్రమంలో కొద్ది రోజులుగా భూమి చుట్టూ కంపెనీ వారు ప్రహరీ నిర్మిస్తు న్నారు. దీంతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తా రని పుకార్లు వినిపించాయి. కంపెనీ భూముల మధ్య ప్రభుత్వ భూములు ఉన్నాయని, కాపా డాలని గ్రామానికి చెందిన యువకులు ఇటీ వల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈక్ర మంలో ఆదివారం మధ్యాహ్నం మావోయిస్టు పార్టీ పేరుమీద బ్యానర్, వాల్ రైటింగ్స్ కని పించడంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. గ్రామానికి చెందిన పన్యాల ఎల్లారెడ్డి పశువుల కొట్టం వద్ద బ్యానర్, హెటిరో కంపెనీ వాచ్ మెన్ గదులకు వాల్ రైటింగ్స్ రాశారు. అక్ర మంగా పేదల నుంచి తీసుకున్న భూములను తిరిగి వారికి అప్పగించాలని, అక్రమంగా పేద ల భూములు తీసుకొని కంపెనీకి కట్టపెట్టాలని ప్రయత్నిస్తే బడా పెట్టుబడిదారులకు ప్రజాకో ర్టులో శిక్షతప్పదని హెచ్చరికలు చేశారు.

**ఎర్రరాతలపై పోలీసుల ఆరా..!**

హెటిరో కంపెనీ భూముల పరిధిలో మావోయిస్టుల పేరుమీద వాల్ రైటింగ్స్ వెలువడంతో పోలీసులు ఉలి క్కిపడ్డారు. చాలా ఏండ్లుగా మావోయి స్టుల ఉనికి కనిపించలేదు. గతంలో ఈ ప్రాంతంలో పనిచేసిన మావోయి స్టులు, సానుభూతిపరులు ఇలాంటి కార్యక్రమం చేపట్టారా, లేక కంపెనీ నిర్మాణానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లు చేసి ఉంటారా అని అనుమానిస్తు న్నారు. గతంలో ఓదన్ చెర్వు వద్ద జెండాలు వెలిసిన సందర్భంగా మావో యిస్టులు మందుపాతర పేల్చడంతో ఎస్సై రాజేశ్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయమై తొగుట సీఐ లతీఫ్‌ను వివరణ కోరగా సంఘటనపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

# సావిత్రిబాయిపూలేతోనే విద్యాభివృద్ధి

హుస్నాబాద్‌టౌన్:సావిత్రిబాయిపూలే విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత

హుస్నాబాద్‌టౌన్, మార్చి 10: దేశంలో బాలికల విద్యాభివృద్ధికి సావిత్రిబాయిపూలే చేసిన కృషి మరువలేనిదని మున్సిపల్ వైస్‌చై ర్‌పర్సన్ అయిలేని అనిత, మిత్రమండలి 87 అధ్యక్షుడు బూట్ల రాజమల్లయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించు కుని హుస్నాబాద్‌లోని బాలుర ఉన్నత పాఠ శాలలో ఆదివారం ఆమె విగ్రహానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల కోసం అనేక పాఠశాలలను ప్రారంభించిన మహనీయ రాలు సావిత్రిబాయి పూలే అని కొనియా డారు. నేటి సమాజంలోని మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించేం దుకు కృషిచేయాలన్నారు. మిత్రమండలి ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే విగ్రహాన్ని ఏర్పాటుచేసి నేటితరానికి ఆమె గొప్పతనాన్ని తెలియజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి 87 ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్, పెరుమాండ్ల శ్రీనివాస్‌గౌడ్, చిత్తారి శ్రీనివాస్, కానుగుల మోహన్, గుండోజు రాజేంద్రప్రసాద్, బి. మహేందర్, ఉపాధ్యా యుడు వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

**సావిత్రిబాయి పూలే వర్ధంతి**

గజ్వేల్, మార్చి 10: మండల పరిధిలోని కొడకండ్లలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, మాజీ సర్పంచ్ భూమయ్య, కరుణాకర్, గిరి బాబు, ముఖేష్, ప్రవీణ్, బాలచంద్రం, భాను, సుధాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**అనంతరావుపల్లిలో ..**

గజ్వేల్, మార్చి 10: మండలంలోని అనం తరావుపల్లిలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి మాట్లాడారు.కార్య క్రమంలో మహిళలు పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

హుస్నాబాద్, మార్చి 10: హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లోని సావిత్రిబాయిపూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమె వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ మాట్లా డారు. బీఎస్‌పీ జిల్లా కార్యదర్శి శంకర్, నా యకులు వేల్పుల రాజు, శరత్ పాల్గొన్నారు.

గజ్వేల్ : నివాళులర్పించిన చిన్నారులు, మహిళలు

**బెజ్జంకిలో..**

బెజ్జంకి, మార్చి 10: మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని స్వేరోస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట వర్క్ జిల్లా అధ్యక్షుడు ఉప్పులేటి బాబు, సం తోష్, కవ్వంపల్లి జీవన్, బోనగిరి జాన్, రత్నం, పవన్, లింగయ్య పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

# మంత్రిని సన్మానించిన ఆర్టీసీ ఉద్యోగులు

హుస్నాబాద్, మార్చి 10: రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హుస్నాబాద్ ఆర్టీసీ ఉద్యోగులు ఆదివారం సన్మానించారు. హుస్నాబాద్‌లోని సీవీరా మన్ హైస్కూల్ ఆవరణలో మంత్రిని కలిసిన ఉద్యోగులు శాలువాలు, పూలమాలలతో సన్మా నం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభు త్వం 21శాతం పీఆర్‌సీ ప్రకటించడంపై మం త్రికి కృతజ్ఞతలు తెలిపారు. టీఎంయూ కరీం నగర్ రీజినల్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, కార్య దర్శి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, మన్మోహన్, డిపో కార్యదర్శి ఎం.రాములు, నేతలు పీఎస్‌రెడ్డి, జీఆర్‌కే రావు, బీ ఎల్లయ్య, ఎం.శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

# శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం

**రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, మార్చి 10: శారీరక దారు ఢ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని కీడల రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో కృష్ణ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనం తరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కబడ్డీతో పాటు ఇతర క్రీడలను ప్రోత్సహి స్తున్న కృష్ణ కబడ్డీ క్లబ్ ప్రతినిధులను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి కాసేపు క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడి అలరిం చారు.కార్యక్రమంలో ప్రముఖ రచయిత, గాయకుడు నేర్నాల కిశోర్, టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, సీనియర్ కబడ్డీ క్రీడాకా రులు వెన్న రాజు, మడక కృష్ణ, నాయకులు చిత్తారి రవీందర్, ఎండీ హసన్, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడా కారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సంస్కృతిని పరిరక్షించాలి

**ఉత్తరప్రదేశ్ ప్రభాత ఆశ్రమం నిర్వాహకుడు స్వామి వివేకానంద సరస్వతి**

'సనాతన ధర్మం వేద యజ్ఞం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్వామి వివేకానంద సరస్వతి

గజ్వేల్, మార్చి 10: ప్రతి ఒక్కరూ సం స్కృతిని పరిరక్షించాలని ఉత్తరప్రదేశ్‌కు చెం దిన ప్రభాత ఆశ్రమం నిర్వాహకుడు స్వామి వివేకానంద సరస్వతి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పిడిచెడ్‌లో నిగమ నీడమ్ వేద గురుకులం 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. గురుకుల నిర్వాహకులు ఆచార్య ఉదయన్ దీక్ష గురువు సమక్షంలో సన్యాస దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ప్రపంచానికి దేశం అందించిన గొప్ప మార్గాల్లో వేదాలు ఒకటన్నారు. వేద గురుకు లాలు స్థాపించి ప్రాచీన తరహాలో విద్యా బోధనను అందిస్తున్న ఆచార్య ఉదయన్‌ను అభినందించారు. వార్షికోత్సవాన్ని పురస్క రించుకొని మాజీ డీఎస్పీ నళిని రచించిన 'సనాతన ధర్మం వేద యజ్ఞం' అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సంస్థ ప్రతినిధులు, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లన్న క్షేత్రంలో రాజకీయాలు తగవు

మాట్లాడుతున్న దాసరి ప్రశాంత్

చేర్యాల, మార్చి 10 : జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో ఈ నెల 7,8వ తేదీల్లో దేవ స్థానం గెస్ట్‌హౌస్‌లో బస చేసి నడిపించిన రాజకీయాలపై విచారణ జరిపించాలని ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆది వారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి దేవస్థానం గెస్ట్‌హౌస్ తన పేరు మీద బుక్ చేసుకున్నా రని, మరుసటి రోజు వేరే వారి పై అదే గెస్ట్ హౌస్ బుక్ చేసి ఉండన్నారు.కానీ ప్రతాప్‌రెడ్డి రెండు రోజులు అదే గెస్ట్‌హౌస్‌లో బస చేసి నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు కొ మ్మూరి కొమురవెల్లిలో జరిపిన చీకటి రాజకీ యాలపై స్థానిక విలేకరుల బృందంతో విచా రణ చేపట్టాలన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్ని కల్లో ఓటమి చెందినప్పటి నుంచి కొమ్మూరి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిం చారు. నాయకులు తడూరి భరత్‌కుమార్, తాడూరి విక్రం, బాబు, రాఘవ, అరవింద్, సాయి, శివ, భాను, అఖిల్ పాల్గొన్నారు.

# శివపార్వతుల కల్యాణం

శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మర్కూక్, మార్చి10: మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్‌లో ఉమామహేశ్వర ఆల య బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అంతకుముందు ఆలయ చైర్మన్ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో దేవతామూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా కల్యాణమం డపానికి తీసుకువచ్చి పట్టువస్త్రాలు సమర్పిం చారు. అనంతరం శ్రీనివాస్‌గుప్తా, శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్య క్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జడ్పీ టీసీ మంగమ్మారామచంద్రం, వైస్ ఎంపీపీ మందబాల్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీరాములుగౌడ్, పాముల పర్తి సర్పంచ్ తిరుమలరెడ్డి, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కన కయ్యగౌడ్, అధ్యక్షులు ర్యాకం యాదగిరి, గోవర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మ హేందర్‌రెడ్డి, నర్సింహులు, రాములు, నా యకులు ఆంజనేయులు, ఆలయ ప్రధానా ర్చకుడు వెంకటనర్సయ్యశర్మ, సహాయకులు లింగమూర్తివీరేశం, సభ్యులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

వర్గల్,మార్చి10 : తల్లిదండ్రులు మంద లించడంతో వివాహిత ఆత్మహత్య చేసు కుంది. బేగంపేట ఎస్సై రవికాంత్‌రావు తెలి పిన వివరాల ప్రకారం సామలపల్లికి చెందిన చీగుళ్ల నర్సింహులు, జయమ్మ దంపతుల కూతురు నవనీత(20)ను ఏడాదిన్నర క్రితం కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన బోడపట్ల యాదగిరికి ఇచ్చి వివాహం చేశారు. అయితే నవనీత తరుచూ పుట్టింటికి వస్తుండడంతో తల్లిదండ్రులు పలుమార్లు మందలించారు. శనివారం తిరిగి పుట్టింటికి రావడంతో మళ్లీ ఎందుకు వచ్చావని మంద లించారు. భర్త నర్సింహులు ఆరోగ్యం బాగ లేకపోవడంతో జయమ్మ దవాఖానకు వెళ్లిం ది. జీవితంపై విరక్తి చెందిన నవనీత ఆది వారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి జయమ్మ ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వైభవంగా మహాదేవుడి రథయాత్ర

రథ యాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

రాయపోల్, మార్చి 10 : మండలంలోని రామారంలో మూడు రోజులుగా మహాదే వుడి జాతరను గ్రామస్తులు జరుపుకొంటు న్నారు. ఆదివారం మహారథోత్సవం జరి గింది. గ్రామపురవీధుల గుండా రథయాత్ర కొనసాగగా యువకులు పాల్గొని నృత్యా లు చేస్తూ ముందుకుసాగారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన రథయాత్ర ఒంటి గంట వరకు ఆలయానికి చేరుకుంది. మహి ళలు, యువతులు, చిన్నారుల దాండియా ఆకట్టుకున్నది. ప్రజాప్రతినిధులు ఎలాంటి అడ్డంకులు రాకుండా చర్యలు తీసుకున్నారు.

దాండియా ఆడుతున్న మహిళలు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 10 : ఎలుకల మందు తాగి దవా ఖానలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని కూడవెల్లిలో చోటు చేసు కుంది. భూంపల్లి ఎస్సై భువనేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఎమ్మ భూపాల్ (35) ట్రాక్టర్ నడు పుతూ కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా ట్రాక్టర్ నడవక పోవడంతో చేతిలో డబ్బు లు లేక చెల్లి పెండ్లి ఏవిధంగా చేయాలనే నిత్యం మదన పడేవాడు. ఈ నెల 6వ తేదీన అక్బర్‌పేటలో ఎలుకల మందు తాగి న వెంటనే బాధితుడిని సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించారు. చికిత్స పొం దుతూ ఆదివారం ఉదయం మృతిచెం దాడు. మృతుడి భార్య బాలలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మట్టి తరలింపును అడ్డుకున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి10: మ ద్దూరు మండలంలోని జమ్మికుంటలో ఆది వారం కొంతమంది అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తుండగా ఇరిగేషన్, పోలీస్ అధికారులు అడ్డుకున్నారు. ఈ సం దర్భంగా ఇరిగేషన్ ఏఈ సంతోష్ మాట్లా డుతూ జమ్మికుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేర కు ఇరిగేషన్‌కు చెందిన లష్కర్ సాంబ య్యను పంపించి, పోలీసుల సహకారంతో తరలింపును అడ్డుకున్నట్లు తెలిపారు. అను మతులు లేకుండా చెరువు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు.

# జూదం ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి10: మ ద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ శివా రులో జూదం ఆడుతున్న ఏడుగురిపై కేసు లు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ యూనూ స్‌అహ్మద్ తెలిపారు. శనివారం రేబర్తి-లక్క పల్లి గ్రామాల మధ్య పెట్రోలింగ్ నిర్వహిస్తు న్న క్రమంలో కొంతమంది వ్యక్తులు గ్రామ శివారులో జూదం ఆడుతున్నారనే సమా చారం రాగా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి అక్కడికి వెళ్లగా ఏడుగురు వ్యక్తులు జూదం ఆడుతూ కనిపించినట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని రూ.5880 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# మూఢనమ్మకాలను నమ్మొద్దు

సిద్దిపేట టౌన్, మార్చి 10 : మూఢన మ్మకాలను ఎవరూ నమ్మొద్దని సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్ అన్నారు.సర్కిల్ పరిధిలోని నర్సాపురంలో ఆదివారం కళా జాత ప్రదర్శన నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆధునిక యుగంలో ఉన్నామనే విషయాన్ని మరు వొద్దన్నారు.చిన్నచిన్న తగాదాలతో విలు వైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని.. టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనుమానాస్పదంగా ఎవ రైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అంతకుముందు కళా జాత బృందం సభ్యులు నాటకం రూపంలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపర్చారు.

# రాజేశ్వర్‌రెడ్డికి జ్యోతిష్య శిరోమణి బిరుదు

జ్యోతిష్య శిరోమణి బిరుదును అందుకుంటున్న కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట టౌన్,మార్చి 10 : సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు డాక్టర్ కలకుంట్ల రాజేశ్వర్‌రెడ్డి జ్యోతిష్యశి రోమణి బిరుదును ఆదివారం అందుకు న్నాడు. రాష్ట్రంలోని ఎన్ఎస్‌లైఫ్ ఆస్ట్రో సం స్థ వారు జ్యోతిష్యశాస్త్రంలో సేవలు అందిం చిన వారికి ప్రతి మూడేండ్లకు ఒకసారి బిరు దులను ప్రదానం చేస్తున్నారు. ఈ మేరకు హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివ ర్సిటీలో జరిగిన సమావేశంలో రాజేశ్వర్‌రె డ్డికి బిరుదు ప్రదానం చేశారు.

# సేంద్రియ వ్యవసాయమే ఆరోగ్యకరం

దుబ్బాక,మార్చి10: సేంద్రియ వ్యవసా యమే ఆరోగ్యకరమని సేవ్ వ్యవస్థాపకుడు ,ప్రకృతి వ్యవసాయ ప్రచారకుడు విజయ్ రామ్ అన్నారు. ఆదివారం దుబ్బాక బాలాజీ దేవాలయంలో సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గో ఆధార, ఐదంచెల వ్యవసా యంపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విజయరామ్ హాజరై మాట్లాడారు. చాలా మంది రైతులు కృత్రిమ ఎరువుల ద్వారా పంటలు పండి స్తున్నారని, దీంతో ఆరోగ్యపరంగా చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ చైర్మ న్ శ్రీధర్, సభ్యుడు చింత రాజు పాల్గొన్నారు.